www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (AP)

## SUMMATIVE ASSESSMENT – I

## TENTH TELUGU MODEL PAPER

## PAPER – II

| సమయం: 2 గం.45 ని. | పార్ట్ – A & B | మొత్తం మార్కులు: 40 |
|---|---|---|

సూచనలు:

i) విద్యార్థులకు ప్రశ్నపత్రం చదువుకోవడానికి అదనంగా 15 నిమిషాలు ఇస్తారు. మిగిలిన 2.30 గంటల సమయంలో ఇచ్చిన ప్రశ్నలకు (పార్ట్ – A, B) సమాధానాలు రాయాల్సి ఉంటుంది.

ii) పార్టు – Aకి సంబంధించిన జవాబులు నిర్దేశించిన సమాధాన పత్రంలో రాయాలి.

| సమయం: 2 గం.15 ని. | పార్ట్ – A | మార్కులు: 30 |
|---|---|---|

**I.** అవగాహన – ప్రతిస్పందన (12 మార్కులు)

**1.** కింది వాక్యాలను సంఘటన వరుస క్రమంలో రాయండి. $4 \times 1 = 4$

(అ) దశమినాడు కైకేయికి భరతుడు, సుమిత్రకు లక్ష్మణ శత్రుఘ్నులు జన్మించారు.

(ఆ) చైత్రశుద్ధ నవమినాడు కౌసల్యకు శ్రీరాముడు జన్మించాడు.

(ఇ) దివ్య పాయసాన్ని దశరథుడు తన భార్యలకు పంచాడు.

(ఈ) ఈ వార్త విన్న అయోధ్య ఆనంద సంద్రమైంది.

కింది పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు తగిన జవాబులు రాయండి. $4 \times 1 = 4$

కమలములు నీటబాసిన
కమలాప్తునిరశ్మిసోకి కమలిన భంగిన్
తమ తమ నెలవులుదప్పిన
తమమిత్రులు శత్రులౌట తథ్యము సుమతీ!

ప్రశ్నలు

**2.** కమలములు నీటి నుంచి బయటకు రాగానే ఏమవుతాయి?

**3.** తమ తమ స్థానాలు తప్పితే మిత్రులు ఎలా మారతారు?

**4.** ఈ పద్యానికి మకుటం ఏమిటి?

**5.** ఈ పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

కింది అపరిచిత గద్యాన్ని చదివి తగిన జవాబులు రాయండి. $4 \times \frac{1}{2} = 2$

ఆంధ్రుల ప్రస్తావన మొదట రుగ్వేదంలోని **ఐతరేయ బ్రాహ్మణం**లో కనిపిస్తుంది. తదనంతరం రామాయణ కాలంలో రాముడు వనవాసం చేసేటప్పుడు ఆంధ్ర ప్రాంతమైన దండకారణ్యంలో నివాసం ఉన్నట్లు తెలుస్తుంది. వ్యాసుడు రచించిన మత్స్య పురాణంలో ఆంధ్ర అనే జనపదం ఉన్నట్లు రాశారు. మహాభారత యుద్ధంలో ఆంధ్రులు కౌరవుల తరపున పోరాడినట్లు తెలుస్తుంది. ఆంధ్రులు గొప్ప యుద్ధవీరులని భాగవతం తెలుపుతుంది.

ప్రశ్నలు

**6.** దండకారణ్యం ఏ ప్రాంతంలో ఉంది?

**7.** మత్స్య పురాణం ఎవరు రచించారు?

**8.** ఆంధ్రులు గొప్ప యుద్ధవీరులని తెలిపిన గ్రంథమేది?

**9.** పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

**కింది వార్తను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** $4 \times \frac{1}{2} = 2$

తెలుగు భాష, సంస్కృతిని అభివృద్ధి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అనుసరించాల్సిన కార్యాచరణకు సంబంధించి అధ్యయనం చేసేందుకు కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి రాష్ట్ర భాష, సాంస్కృతిక, సమాచార శాఖా మంత్రి పల్లె రఘునాథరెడ్డి అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. ఈ మేరకు సాంస్కృతిక శాఖ కార్యదర్శి నాగులపల్లి శ్రీకాంత్ బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు. కమిటీలో ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్, సాంస్కృతిక శాఖ కార్యదర్శి శ్రీకాంత్, పురావస్తు శాఖ సంచాలకులు జీవీ రామకృష్ణారావు, సాంస్కృతిక శాఖ సంచాలకులు డి. విజయభాస్కర్ సభ్యులుగా ఉంటారు.

ప్రశ్నలు:

**10.** మన ఉప సభాపతి ఎవరు?

**11.** మన రాష్ట్ర భాష, సాంస్కృతిక సమాచార ప్రసార శాఖామంత్రి ఎవరు?

**12.** ఏ భాషాభివృద్ధి కోసం అధ్యయన కమిటీని ఏర్పాటు చేశారు?

**13.** పై వార్తను అనుసరించి ఒక ప్రశ్నను తయారు చేయండి.

**II. వ్యక్తీకరణ సృజనాత్మకత** **(18 మార్కులు)**

**కింది లఘు ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి.** $2 \times 2 = 4$

**14.** మంథర పాత్ర స్వభావాన్ని రాయండి.

**15.** "**నా తండ్రే నాకు పాలకుడు, హితుడు, గురువు**" అని రాముడు కైకేయితో అన్న మాటలను బట్టి మీరేం గ్రహించారు?

**కింది ప్రశ్నల్లో ఒకదానికి 10 – 12 వాక్యాల్లో సమాధానాలు రాయండి.** $1 \times 4 = 4$

**16.** రాముడు వనవాసమేగడానికి కారణాలు ఏమిటి?

**(లేదా)**

రామాయణ పఠనం మానవ జీవితాలకు మార్గదర్శనం చేస్తుందని ఎలా చెప్పగలవు?

**కిందివాటిలో ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** $2 \times 5 = 10$

**17.** పేదలకు దానం చేయడం వల్ల మనం పొందే మేలును గురించి తెలియజేస్తూ మిత్రుడికి లేఖ రాయండి.

**(లేదా)**

నేటి సమాజంలో స్త్రీల పట్ల మనం ఎలా ప్రవర్తించాలో, మన బాధ్యతలు ఏమిటో వివరిస్తూ కరపత్రం రాయండి.

**18.** పల్లెటూళ్లు సుభిక్షంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందని సమర్థిస్తూ వ్యాసం రాయండి.

**(లేదా)**

**19.** శివాజీ, సోన్‌దేవుని మధ్య జరిగిన సంభాషణ రాయండి.

**శివాజీ:** ఆఁ! ఏమీ ఒక రాణీవాసమును బందీగా తెస్తావా?

**సోన్‌దేవుడు:** ..............

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు **పార్ట్ – B** మార్కులు: 10

సూచన: విద్యార్థులు పార్టు – **B**కి సంబంధించిన జవాబులు ఈ ప్రశ్నపత్రంలోనే పూరించి సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వాలి.

$20 \times \frac{1}{2} = 10$

**III.** కింది ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించి, వాటికెదురుగా ఇచ్చిన కుండలీకరణాల్లో అంకెను నమోదు చేయండి.

**1.** "చంపకవతి యను పట్టణంబు గలదు".

(ఈ వాక్యానికి ఆధునిక వచనాన్ని గుర్తించండి.) ( )

1) చంపకవతి యనేటి పట్టణంబు గలదు.

2) చంపకవతి అనే పట్టణం ఉంది.

3) చంపకవతి అనే గ్రామంబు గలదు.

4) చంపకవతి అనునట్టి పట్టణంబు లేదు.

**2.** "మాతా! తప్పు సైరింపుమీ!".

(ఈ వాక్యానికి ఆధునిక వచనాన్ని గుర్తించండి.) ( )

1) అమ్మా! మా తప్పిదమును మన్నింపుము.

2) అమ్మా! మావారు తప్పు చేశారు.

3) అమ్మా! నేను తప్పు చేశాను.

4) అమ్మా! మా తప్పు క్షమించు.

**3.** వ్యాసుడు మహాభారతాన్ని రచించాడు.

(దీనికి కర్మణి వాక్యాన్ని గుర్తించండి) ( )

1) వ్యాసునిచే మహాభారతం రచింపబడింది.

2) వ్యాసునిచే భారతాన్ని రచించాడు.

3) వ్యాసుడే మహాభారతాన్ని రచిస్తాడు.

4) మహాభారతాన్ని వ్యాసుడే రచించాడు.

**4.** "సుమతిచే సూర్యోదయం ఆపబడింది."

(దీనికి కర్తరి వాక్యాన్ని గుర్తించండి.) ( )

1) సుమతిచే సూర్యోదయాన్ని ఆపింది.

2) సుమతి కూడా సూర్యోదయాన్ని ఆపించింది.

3) సుమతి సూర్యోదయాన్ని ఆపింది.

4) సూర్యోదయం సుమతిచే ఆపబడింది.

**5.** "ఇతరులకు రహసాన్ని చెప్పవద్దు" అని కవి అన్నాడు.

(దీనికి పరోక్షవాక్యం గుర్తించండి.) ( )

1) ఇతరులకు రహసాన్ని చెప్పమని కవి అన్నాడు.

2) ఇతరులకు రహస్యాన్ని చెప్పవద్దని కవి అన్నాడు.

3) "ఇతరులకే రహసాన్ని చెప్పవద్దు" అన్నాడు కవి.

4) రహస్యాన్ని ఇతరులకు చెప్పమన్నాడు.



www.eenadupratibha.net

**6.** తానెన్నడూ అవినీతికి పాల్పడలేదని మంత్రి అన్నాడు.

(దీనికి ప్రత్యక్ష వాక్యాన్ని గుర్తించండి.) ( )

1) "నేనెన్నడూ అవినీతికి పాల్పడలేదు" అని మంత్రి అన్నాడు.

2) "తానెన్నడూ అవినీతికి పాల్పడలేదని" మంత్రి అన్నాడు.

3) నేనెన్నడూ అవినీతిగా బ్రతకలేదని అని మంత్రి అన్నాడు.

4) నేనెప్పుడూ అవినీతిగా బ్రతికాను అని మంత్రి అన్నాడు.

**7.** నేను నిరుపేదలకు సాయం చేస్తాను.

(ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యాన్ని గుర్తించండి.) ( )

1) నేను నిరుపేదలకు సాయం చేశాను.

2) నేను నిరుపేదలకు సాయం చేయగలను.

3) నేను నిరుపేదలకు సాయం చేసేవాడిని కాదు.

4) నేను నిరుపేదలకు సాయం చేయను.

**8.** సీత ఆటలు ఆడి, అలసిపోయింది.

(ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి.) ( )

1) సంయుక్త వాక్యం 2) సంశ్లిష్ట వాక్యం

3) సామాన్య వాక్యం 4) శత్రర్థకం

**9.** వర్షాలు <u>పడినా</u> పంటలు పండలేదు.

(గీత గీసిన పదం ఏ రకమైన అసమాపక క్రియాపదమో గుర్తించండి. ( )

1) సంశ్లిష్ట వాక్యం 2) సంయుక్త వాక్యం

3) అప్యర్థకం 4) ఛేదర్థకం

**10.** రామకృష్ణుడు, వివేకానందుడు గురుశిష్యులు.

(ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి.) ( )

1) సామాన్య వాక్యం 2) శత్రర్థకం 3) క్త్వార్థం 4) సంయుక్త వాక్యం

**11.** బాగా <u>చదివితే</u> మంచి మార్కులు వస్తాయి.

(గీతగీసిన పదం ఏ రకమైన క్రియాపదమో గుర్తించండి.) ( )

1) భావార్థకం 2) ఛేదర్థకం 3) శత్రర్థకం 4) క్త్వార్థం

**12.** నేను తప్పక గుడికి వస్తాను.

(ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి.) ( )

1) నిశ్చయార్థక వాక్యం 2) ప్రశ్నార్థక వాక్యం

3) సందేహార్థక వాక్యం 4) నిషేధార్థక వాక్యం

**13.** ఆమె వంట బాగా చేయగలదు.

(ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి) ( )

1) సంభావనార్థకం 2) ఆశ్చర్యార్థకం 3) సామర్థ్యార్థకం 4) విధ్యర్థకం

www.eenadupratibha.net

**14.** నువ్వు చదువు

(ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి.) ( )

1) ఆశ్చర్యార్థకం 2) విధ్యర్థకం 3) నిషేధార్థకం 4) ప్రశ్నార్థకం

**కింది జాతీయాలను ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.**

**15.** కలుపు తీయడం:

**16.** ఉన్నదంతా ఊడ్చుకుపోవడం:

**17.** కాలధర్మం చెందడం:

**కింది పదాలతో వాక్య ప్రయోగం చేయండి.**

**18.** కష్టఫలం:

**19.** సాన్నిధ్యం:

**20.** కడుపులు మాడ్చుకొను:

**రచయిత: కె. లీలాకుమార్**

www.eenadupratibha.net

www.eenadupratibha.net